@netifocusnews @focustv
www.netifocusnews.com
http://epaper.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || హైదరాబాద్ || బుధవారం 03, జులై 2024 || పేజీలు: 04



## నీట్‌పై ఈరోజైనా చర్చించండి

- విద్యార్థుల్లో విశ్వాసం కలిగించాలి
- ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై2:

ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. ఈ వ్యవహారంపై లోక్‌సభలో రేపు.. మిగతా 2లో..



## ప్రజాతీర్పును గౌరవించండి

- మీకు వచ్చింది 99/100 కాదు.. 99/543..
- ఎన్నిసార్లు ఓడినా మార్పు రావట్లేదు
- అందుకే ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు తీర్పు ఇచ్చారు..
- కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ సెటైర్లు..

3



## సీఎం రేవంత్‌ను కలిసిన షర్మిల

- వైఎస్ జయంత్యు త్సవాలకు ఆహ్వానం
- విజయవాడ కేంద్రంగా ఏపీ కాంగ్రెస్ ఏర్పాట్లు
- సీఎం, డిప్యూటీ సీఎంలను నేరుగా కలిసి ఆహ్వానం

వివరాలు 03లో..

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

- హర్షం వ్యక్తం చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- వీలైనంత త్వరగా ఖాళీలు భర్తీ చేస్తామని స్పష్టం..

టీఎస్ఆర్టీసీలో 3,035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్..




హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–జూలై2:

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న 3035 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతిపాదనలు పంపిన అన్ని పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ 3035 పోస్టుల్లో 2000 డ్రైవర్, 743 శ్రామిక్, 114 డిప్యూటీ సూపరింటెండెంట్(మెకానిక్), 84 డిప్యూటీ సూపరింటెండెంట్(ట్రాఫిక్), 25 డిపో మేనేజర్/అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్, 23 అసిస్టెంట్ ఇంజనీర్(సివిల్), 15 అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్, 11 సెక్షన్ ఆఫీసర్(సివిల్), 7 మెడికల్ ఆఫీసర్(జనరల్), 7 మెడికల్ ఆఫీసర్(స్పెషలిస్ట్) కొలువులు ఉన్నాయి. ఆర్టీసీలో వివిధ కేటగిరిల్లో 3035 పోస్టులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడంపై రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పోస్టుల భర్తీకి మిగతా 2లో..



## నల్లమల ఆదివాసీలతో మంత్రి సీతక్క ముఖాముఖి



- చెంచుల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వినతులు
- ఐటీడీఏని అన్ని హంగులతో నిర్మించాలని చెంచుల వేడుకోలు
- ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్తా..
- ఎవరూ అధైర్యపడొద్దు.. నేనున్నానంటూ భరోసా..
- నల్లమల్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్, జులై 2:

తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రి ధనసరి అనసూయ సీతక్క నల్లమల్ల ప్రాంతానికి రెండోసారి రావడంతో పాటు విస్తృతంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని శంకు స్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం జరిగింది. అధికారికంగా మంత్రి హెూదాలో నల్లమల్ల ప్రాంతానికి మంత్రి సీతక్క రావడంతో నియోజకవర్గ ప్రజలు, పార్టీ నేతలు, ఆదివాసి గిరిజనులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. మంగళవారం ఉదయం 11:45 గంటలకు అమ్రాబాద్ మండలం మిగతా 2లో..



## అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్

- చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు..
- సైబర్ నేరాలు, గంజాయి పై యుద్ధం చేస్తున్నాం
- సినిమా థియేటర్లలో ఈ నేరాలపై ప్రచారం చేయాలి
- టీవీ చానళ్లు కూడా సామాజిక బాధ్యతను పంచుకోవాలి..
- సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

వివరాలు 03లో..



## హత్రస్‌లో పెను విషాదం

### సత్సంగ్ కార్యక్రమంలో తొక్కిసలాట

- 116మందికి పైగా మృతి చెందినట్లు గుర్తింపు
- సమీప ఆస్పత్రులకు క్షతగాత్రుల తరలింపు
- ప్రధాని మోడీ, తదితరుల దిగ్భ్రాంతి
- ఘటనా స్థలంలో ముమ్మరంగా సహాయక చర్యలు

వివరాలు 02లో..



## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఛత్తీస్‌గఢ్ లోని నారాయణ పూర్‌లో ఎదురు కాల్పులు
- 11 మంది మావోయిస్టులు మృతి..
- ఐజీ సుందర్‌రాజ్ వెల్లడి..

రాయ్‌పూర్, (నేటి ఫోకస్ న్యూస్)–జులై2:

ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురు కాల్పుల్లో 11 మావోయిస్టులు మృతి చెందారు. ఈ విషయాన్ని ఐజీ సుందర్‌రాజ్ వెల్లడించారు. ధనంది–కుర్రేవాయ అటవీ ప్రాంతంలో చోటు చేసుకుందదన్నారు. ఖోకామెటా పోలీస్‌స్టేషన్ పరిధిలోని మిగతా 2లో..




## గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం

- నిలిచిన పల్లె ప్రగతి పనులు
- పంచాయతీలకు నిధులు నిల్
- వైరల్ ఫీవర్లు పంజా విసురుతున్నా చలనం లేదు: ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–జూలై2:

కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గత ఏడు నెలల నుంచి మిగతా 2లో..

## 4న సింగూరు జలాలు బంద్



- నేడు హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాకు అంతరాయం..

వివరాలు 02లో..

## గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామపంచాయతీలకు ఏడు పైసలు కూడా విడుదల చేయలేదని ఆయన మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం నిలిచిపోయింది. మలేరియా, డెంగ్యూ వంటి వైరల్ ఫీవర్స్‌తో ప్రజలు బాధపడుతున్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం గత సీఎం కేసీఆర్ పల్లె ప్రగతి తెచ్చి పల్లెలను అద్దాల్లా మార్చారు. పట్టణ ప్రగతి ద్వారా పట్టణాల్లో అద్భుతమైన అభివృద్ధి సాధించారు. గ్రామాల్లో పరిశుభ్రత, స్వచ్ఛత లక్ష్యంగా బీఆర్ఎస్ అనేక కార్యక్రమాలు చేపట్టింది. వర్షాకాలం ప్రారంభమంలో స్పెషల్ డ్రైవ్, మార్చి నెలలో మరో డ్రైవ్ చేసేవాళ్లం. దాంతో వైరల్ ఫీవర్స్‌ను అరికట్టగలిగాం.. అభివృద్ధి కూడా జరిగింది అని హరీశ్‌రావు తెలిపారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం పడకేసింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దునిద్ర పోతోంది. ఏడు నెలల కాలంలో ఏడు పైసలు కూడా విడుదల చేయలేదు. ఆ రోజు కేసీఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి కింద ప్రతి పల్లెకు జనాభా ప్రతిపాదన నిధులు ఇచ్చాం. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చాం. కాంగ్రెస్ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసి నెలలు గడుస్తుంది. ఎన్నికలు పెట్టే పరిస్థితి లేదు. ఈ నెల 4న జిల్లాల పరిషత్‌ల పదవీకాలం ముగియనుంది. దానికి ఎన్నికలు పెట్టే ఆలోచనలో లేదు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు విడుదల చేసి పారిశుద్ధ నిర్వహణను మెరుగుపరచాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలన అస్తవ్యస్తంగా తయారైందని హరీశ్‌రావు మండిపడ్డారు. పరిశుభ్రంగా ఉంచాల్సిన పల్లెలను ఎందుకు గాలికి వదిలేశారు అని హరీశ్‌రావు నిలదీశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడు తెలంగాణ గ్రామపంచాయతీల్లో చెత్త సేకరణకు కేవలం 87 ట్రాక్టర్లు మాత్రమే ఉండేవి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 12,769 పంచాయతీల్లో 12,769 ట్రాక్టర్లను సమకూర్చి చరిత్ర సృష్టించింది. కేంద్రం గ్రామపంచాయతీలకు ఇచ్చే అవార్డుల్లో తెలంగాణ పల్లెలు లేకుండా అవార్డులు లేవు. తెలంగాణ పల్లెలు, మండలాలు, జిల్లాలు ఉత్తమంగా నిలిచాయి. కానీ కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీలు కూనరిల్లుతున్నాయి. పల్లెలు కన్నీరు పెట్టే పరిస్థితి ఉంది. మురికి కూపాలుగా మారుతున్నాయి. డీజిల్ పోయించుకునే పరిస్థితి లేదు. ట్రాక్టర్లు మూలకు పడ్డాయి. ఇది ఇవాళ పరిస్థితి. కొన్ని చోట్ల పంచాయతీ సెక్రటరీలు అప్పులు చేసి డిజీల్ పోయిస్తున్నారు. నా నియోజకవర్గానికి నిన్న వెళ్లాను.. స్పష్టంగా అధికారులతో మాట్లాడిన తర్వాతనే మాట్లాడుతున్నాను. కరెంట్ బిల్లులు కట్టేందుకు కూడా గ్రామపంచాయతీల వద్ద డబ్బుల్లేవు. కేసీఆర్ ఉన్నప్పుడు కరెంట్ బిల్లులు సయమానికి కట్టేవారు. ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు డబ్బులు, పారిశుధ్య కార్మికులు వేతనాలు ఇచ్చేవారు. ఇప్పుడు పాలనా అస్తవ్యస్తంగా తయారైంది అని హరీశ్‌రావు మండిపడ్డారు. పంచాయతీల్లో డబ్బుల్లేక చెత్త పేరుకుపోయింది. స్పెషల్ డ్రైవ్ లేదు. ప్రభుత్వం గొప్పలు చెబుతోంది. ప్రజా ప్రభుత్వంలో పారిశుద్ధ కార్మికులకు స్థానం లేదా..? ఒకటో తారీఖున జీతాలు ఇవ్వారా..? అంటురోగాల బారిన పడితే ఎలా..? పల్లెల మీద సమీక్ష ఎందుకు చేయట్లేదు. చివరకు సర్పంచ్‌లు పోయి గవర్నర్‌కు మొర పెట్టుకునే పరిస్థితి తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వంలో. వేతనాలు అందక కార్మికులు ధర్నాలు చేస్తున్నారని హరీశ్‌రావు నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పల్లెల ప్రగతికి నెలకు రూ. 275 కోట్లు, ఏడాదికి రూ. 3,330 కోట్లు ఖర్చు పెట్టామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ నిధులన్నింటిని పారిశుధ్య నిర్వహణకు ఖర్చు పెట్టినట్లు తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు అవుతున్న ఒక్క రూపాయి కూడా గ్రామ పంచాయతీలకు కేటాయించలేదని హరీశ్‌రావు పేర్కొన్నారు. పట్టణాల్లో కూడా మున్సిపాలిటీలకు ఏడాదికి రూ. 1700 కోట్లు ఇచ్చాం. మీరు వచ్చి ఏడు నెలలు అయినా ఏడు పైసలు కూడా ఎందుకు ఇవ్వలేదు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయాలను కుంటున్నారా..? మలేరియా, డెంగీ వంటి వైరల్ ఫివర్ నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు ఎందుకు..? బీఆర్ఎస్ హయాంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతికి గ్రీన్ చానెల్ ద్వారా నిధులు విడుదల చేశాం. దాదాపు ఈ రెండింటికి గత ఐదేండ్లలో రూ. 20 వేల కోట్లు ఖర్చు పెట్టింది బీఆర్ఎస్. ఏడు నెలల కాలంలో 20 పైసలు కూడా ఖర్చు పెట్టలేదు కాంగ్రెస్ గవర్న మెంట్. ఇది బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా.. అని హరీశ్‌రావు తెలి పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలకు కూడా ఏడు నెలలుగా జీతాలు అందడం లేదు. తక్షణమే పారిశుధ్య కార్మికులతో పాటు జడ్పీటీసీ, ఎంపీటీసీలకు జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లు ఉంది కాంగ్రెస్ ప్రభుత్వం పోకడ. ఇప్పటికైనా కళ్లు తెరవండి. పల్లెలను గాడిన పెట్టండి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచించారు.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

(మొదటి పేజీ తరువాయి..)

అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టీజీఎస్ ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభు త్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త బస్సులకు అనుగుణంగా నియమకాలు చేపడుతున్నట్లు వివరించారు. వీలైనంత త్వరగా 3035 పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు

## 4న సింగూరు జలాలు బంద్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై2:

హైదరాబాద్ మహానగరానికి గురువారం సింగూరు జలాల సరఫరా బంద్ కానున్నది. నగరంలోని పలు ప్రాంతాలకు దాదాపు 24గంటల పాటు తాగునీటి సరఫరాలో అంతరాయం తలెత్తనుంది. నగరానికి తాగునీటిని సరఫరా చేసే సింగూరు 3, 4 ఫేజ్‌లకు విద్యుత్‌ను సరఫరా చేసే 132 కేవీ పెద్దాపూర్, కంది సబ్‌స్టేషన్లలో టీజీ ట్రాన్స్‌కో అధికారులు గురువారం ఉదయం ఏడు గంటల నుంచి శుక్రవారం ఉదయం ఏడు గంటల వరకు మరమ్మతు చేయనున్నారు. దీంతో షేక్‌పేట్, జూబ్లీహిల్స్, సోమాజిగూడ, బోరబండ, మూసాపేట్, నల్లగండ్ల, చందానగర్, హుడా కాలనీ, హఫీజ్‌పేట్, మణికొండ, నార్సింగి, మంచిరేవుల ప్రాంతాలకు దాదాపు 24 గంటలపాటు నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోనుంది. భోజగుట్ట రిజర్వాయర్, బంజారా, ఎర్రగడ్డ, కేపీహెచ్‌బీ, హైదర్‌నగర్, తెల్లాపూర్, ఓ అండ్ ఎం డివిజన్-8లోని బల్క్ కనెక్షన్లకు పాక్షికంగా నీటి సరఫరాలో అంతరాయం తలెత్తనుంది.

## భారీ ఎన్‌కౌంటర్..

(మొదటి పేజీ తరువాయి..)

అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారంతో జిల్లా రిజర్వ్ పోలీసులులతో పాటు స్పెషల్ టాస్క్‌ఫోర్స్, బీఎస్ఎఫ్, ఐటీబీపీ దళాలు సంయుక్తంగా సోమవారం అపరేషన్ ప్రారంభించాయని తెలిపారు. గుర్తించిన మావోయిస్టులు కాల్పులకు దిగారని, దీంతో బలగాలు కూడా ఎదురుకాల్పులు జరిపినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఇంకా ఆపరేషన్ కొనసాగుతోందని మృతి చెందిన మావోయిస్టుల సంఖ్య పెరిగే అవకాశముందని సుందర్‌రాజ్ తెలిపారు.





# నల్లమల ఆదివాసీలతో మంత్రి సీతక్క ముఖాముఖి

(మొదటి పేజీ తరువాయి..)

మన్ననూరు గ్రామంలోని అటవీశాఖ వనమలిక దగ్గర మంత్రి సీతక్కకు పోలీసుల గౌరవ వందనం చేశారు. తధానంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి చెంచులతో ప్రత్యేకంగా వనమాలిక దగ్గర చెట్ల కింద చెంచులతో ముఖాముఖి సమావేశం మాట మంతి చేపట్టారు. ఈ సందర్భంగా ఆదివాసి చెంచు గిరిజనులు దీర్ఘకాలిక సమస్యలు పోడుభూలకు హక్కు పత్రాలు ఇవ్వకుండా అటవీశాఖ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. విశాఖ అధికారులు భూములను సాగు చేయకుండా అడ్డుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ఏర్పడి 10సం.లో గత ప్రభుత్వం మన్ననూర్ ఐటీడీఏ కు రెగ్యులర్ ఐఏఎస్ అధికారినీ పీవోను నియమించకపోవడం వల్ల చెంచుల అభివృద్ధి పూర్తిగా కుంటు పడిందన్నారు. రెగ్యులర్ ఐఏఎస్ పిఓతో పాటు సిబ్బంది నియామకం పూర్తిస్థాయిలో నియమించాలని కోరారు. స్థానికంగా ఆదివాసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న చెంచు గుడాలకు, పెంటలకు రోడ్డు మార్గాలు, మంచినీరు, వైద్యం, ఉపాధి నివాసం, కనీస మౌలిక సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలని మంత్రితో మొరపెట్టుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఆదివాసులకు సరైన వైద్య సేవలు అందాలంటే అప్పాపూర్‌లో గతంలో మంజూరైన వైద్య కేంద్రాన్ని తిరిగి పునరుద్ధరించాలని మంత్రిని వేడుకున్నారు. ఐటిడిఏకు ప్రత్యేకంగా రూ.100 కోట్ల ప్యాకేజీని కేటాయించాలని, చెంచులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా స్పెషల్గా ప్రత్యేక వైద్య నియమించాలన్నారు. ఆదివాసీలు పోషకాహారం, రక్తహీనతతో చాలామంది అకాల సమస్యలతో సతమతపడుతూ మరణాలు చెందుతున్నారని చెంచులు ఆవేదనతో మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. చెంచులు తిరిగి వ్యవసాయం చేసుకునేందుకు కావలసిన కడెద్దులు, వ్యవసాయ పనిముట్లు, విత్తనాలు భూమి సాగు చేసుకునేందుకు సంబంధించిన సౌకర్యాలు కల్పించాలని కోరారు. చెంచుల కోసం స్పెషల్ డిఎస్సి నిర్మించి ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలని, చెంచులు ఉన్నత చదువులు చదివి నిరుద్యోగులుగా ఉన్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. మన్ననూరు గ్రామంలో ఉన్న పిటిజి కాలేజ్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కళాశాలను హైదరాబాదుకు తరలించారని, తిరిగి దానిని వెంటనే మన్ననూరుకు వచ్చేలా చూడాలని మంత్రి దృష్టికి ఆదివాసీలు తీసుకొచ్చారు.

### నూతన హంగులతో ఐటీడీఏ ఐఏఎస్ అధికారిని నియమించాలి..

మన్ననూరు గ్రామంలో ఉన్న ఐటీడీఏ కార్యాలయం పూర్తిగా కుంటు పడిపోతుందని తక్షణమే అన్ని అంకులతో ఐటీడీఏ కార్యాలయాన్ని నిర్మించి స్పెషల్గా ఐఏఎస్ అధికారులు నియమించినట్లయితే చెంచుల స్థితిగతులు మారుతాయని పలువురు చెంచులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఐ టి డి ఏ విషయంపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని చెంచులకు భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆదివాసీలను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నల్లమల్ల బిడ్డ మన సీఎం రేవంత్ రెడ్డి ఉండడం అంతే ఉత్సాహంతో పాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆయన సతీమణి జడ్పిటిసి అనురాధ అనేక సేవలు మన ప్రాంతానికి అందిస్తున్నారన్నారు. మీ సమస్యలు సంపూర్ణంగా పరిష్కరించేలా ఎమ్మెల్యే నేను కలిసి రెండు మూడు రోజులలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి ప్రత్యేకంగా అభివృద్ధి ఈ చర్యలు చేపట్టాలని కోరుతామన్నారు. గత ప్రభుత్వం ఐజిడిఏను పూర్తిగా విస్మరించడం వలన ఆదివాసీల బతుకులు చిందరమయ్యాయని... ఆనాడు ప్రధాని నెహ్రూ, ఇందిరాగాంధీ హయములోనే ఆదివాసుల కోసం దేశవ్యాప్తంగా స్పెషల్ ఐటిడీఏలు ఏర్పాటు చేసి, మీకు కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నల్లమల్ల అనగానే చెంచుల సమస్యలు గుర్తుంటాయని పదేపదే ఎమ్మెల్యే వంశీకృష్ణ వాటి పరిష్కారం కోసం నాతో చర్చిస్తుంటారని తెలిపారు. ముందు ఆదివాసి వ్యవస్థ చట్టాలు వచ్చాయన్నారు.

ఆదివాసి వ్యవస్థ వారి సంస్కృతి సాంప్రదాయాలతో పోడు వ్యవసాయం కొనసాగిందని తదుపరి చట్టాలు తర్వాత వచ్చాయన్నారు. అటు అదిలాబాద్ ఇటు నల్లమల్ల ప్రాంతాలలో పోడుగుల సమస్య ఉన్నదని మనము కూడా పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అదే క్రమంలో గతం నుండి సాగు చేసుకుంటున్నా పోడుభూలకు అడవి శాఖ అధికారులు ఇబ్బందులు పెట్టరాదని దీనిపై కలెక్టర్, అటవీ శాఖ, స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి శాశ్వత పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

### సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి..

నల్లమల ప్రాంతంలో ఉన్న సమస్యల పైన ఈ ప్రాంత ఆదివాసీలు ప్రజాసంఘాలు పత్రిక ద్వారా చాలా విషయాలు మా దృష్టికి వస్తున్నాయని వాటిని పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృతనిత్యంతో ఉందన్నారు. ఒక చర్చ పూరితమైన వాతావరణంలో పోడు భూముల పరిష్కారం చేయాలని స్థానికంగా ఆదివాసులకు ఉపాధి కల్పించాలని, ఉపాధి హామీ జీవో నెంబర్ 3, జీవో నెంబర్ 13 లాంటి సమస్యలు ఉత్పన్నం చేస్తున్న వాటిపైన ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. కావున ఆవేశాలు కాదు పరిష్కారాలు ముఖ్యమన్నారు. తదుపరి కస్తూర్బా గాంధీ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభించి వివిధ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారు.

### మహిళా సంఘాలకు రూ.50.10కోట్ల వడ్డీలేని రుణాలు..

ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ..ఈ ప్రభుత్వం అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న మహిళా సంఘాలకు రూ. 50.10 కోట్ల వడ్డీ లేని రుణాలు చెక్కును మంత్రి సీతక్క అందజేశారు. 2004 లో అప్పుడు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చెంచుల కోసం ప్రత్యేకంగా వైద్య సేవలు అందించేందుకు అచ్చంపేటలో స్పెషల్ సెల్ అంబులెన్స్ కార్పొరేట్ వద్ద వైద్యం రూపాయి ఖర్చు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని గత ప్రభుత్వం వాటిని వదిలేయడంతో ఆదివాసీలో చాలా అవస్థలు పడ్డారని తిరిగి ఈ ప్రభుత్వంలో పునరుద్ధరణ చేయాలని, ఇక్కడ ఉన్న సిఓఈ కాలేజీ ఆఫ్ ఎక్సెన్స్ తిరిగి మన్ననూరుకు వచ్చేలా మంత్రి దృష్టికి తీసుకెళ్ళామన్నారు. త్వరలోనే ఇక్కడికి ఆ కళాశాల వస్తుందని, మాచారం గ్రామ ఆదివా సీల పోడు భూమి సాగు చేసుకుం టున్న క్రమంలో అటవీ శాఖ అధికారులకు ఆదివా సులకు మధ్య జరిగిన వివాదం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయ అంశమైందని, మీ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో ఐటిడిఏ ఇన్చార్జి పిఓ జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, ఇతర శాఖల అధికారులు, ఎంపీటీసీ దాసరి శ్రీని వాసులు మాజీ సర్పంచ్ పెద్దిరాజు, ఆదివాసి నాయకులు నాగయ్య, ప్రసాద్, శంకరయ్య పాల్గొన్నారు.

## హాథ్రస్‌లో పెను విషాదం

లక్నో, (నేటి ఫోకస్‌న్యూస్)-జూలై2:

ఉత్తర్‌ప్రదేశ్ లోని హాథ్రస్ లో పెను విషాదం చోటుచేసుకుంది. ఓ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భారీ తొక్కిసలాటలో చోటుచేసుకుంది. ఈ ఘటనలో దాదాపు 87 మంది ప్రాణాలు కోల్పోయారు. రతిభాన్‌పుర్‌లో శివారాధన కార్యక్రమ సమయంలో తొక్కిసలాట జరగడంతో ఈ దుర్ఘటన సంభవించినట్లు సమాచారం. ఈ ఘటనలో పలువురు గాయ పడ్డారు. వారిలో మహిళలు చిన్నారులు ఉన్నారు. వెంటనే వారిని దగ్గర్లో ని ఆసుపత్రికి తరలించి, చికిత్స అందిస్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఘటనపై ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. ఈ దుర్ఘటనపై హాథ్రస్ జిల్లా మెజిస్ట్రేట్ ఆశీష్ కుమార్ మాట్లాడుతూ.. జిల్లా అధికార యంత్రాంగం ఈ ఘటన పై ఉన్నతస్థాయి దర్యాప్తు చేస్తోంది. క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలిం చి చికిత్స అందిస్తున్నాం. 50-60 మంది వరకు మృతిచెందినట్లు వైద్యులు చెబుతున్నారు. ఇది ఓ ప్రైవేటు కార్యక్రమం. సబ్ డివిజినల్ మెజిస్ట్రేట్ అనుమతి ఇచ్చారు. అధికారులే భద్రతా ఏర్పాట్లు చేశారు. కానీ, మిగతా ఏర్పాట్లను నిర్వాహకులే చేసుకున్నారు. క్షతగాత్రులు, మృ తుల కుటుంబ సభ్యులకు అవసరమైన సహాయ సహకారాలపైనే దృష్టి సారించాం అని తెలిపారు. దీనికితోడు ఎటా జిల్లాకు చెందిన 27మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు ధ్రువీకరించారు. ఇప్పటివరకు పలు మృతదేహాలను పోస్టుమార్టం కోసం తీసుకువచ్చారు. గాయపడిన వారికి చికిత్స అందుతోంది. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు వెల్లడ వుతాయని ఇటా చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఉమేశ్ త్రిపాఠి మీడియాకు వెల్లడించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలు, ముగ్గురు చిన్నారు లున్నారని అధికారులు తెలిపారు. ఈ విషాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే ఘటనా స్థలం వద్దకు వెళ్లి సహాయక చర్యల్లో పాల్గొనాలని అధికారులను ఆదేశించారు. హాథ్ర స్ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ తదితరులు విచారం వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ పర్యవేక్షణలో అధికార యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. కేంద్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు యూపీ ప్రభుత్వంతో నిరంతరం టచ్‌లో ఉన్నారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు.'ఉత్తర్‌ప్రదేశ్ ఘటన బాధాకరం. మృతుల కుటుంబాల కు నా ప్రగాఢ సానుభూతి. స్థానిక యంత్రాంగం సహాయక చర్యల్లో నిమగ్నమై ఉంది. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాని అమిత్ షా, తెలిపారు. హాథ్రస్ ఘటనలో తమ ఆత్మీయులను కోల్పోయి న వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారం దరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. స్థానిక యంత్రాంగం అన్ని విధాలుగా సాయాన్ని అందిస్తోందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. క్షతగాత్రులకు చికిత్స అందించాలని, బాధిత కుటుంబా లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా. 'ఇండియా' కూటమి శ్రేణులు సహాయక చర్యల్లో భాగం కావాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు రాహుల్ గాంధీ తెలిపారు. భోలే బాబా సత్సంగం కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో తొక్కిసలాట జరిగినట్లు పేర్కొంటున్నారు.

## హన్మకొండ బీఆర్ఎస్ కార్యాలయానికి నోటీసులు

**- అనుమతులు లేవంటూ మున్సిపల్ కార్పోరేషన్ తాఖీదు**

నేటి ఫోకస్ న్యూస్, హనుమకొండ-జూలై2:

హన్మకొండ జిల్లా భారత రాష్ట్ర సమితి కార్యాలయానికి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. హనుమకొండ బాల సముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం భవనానికి అనుమతులు లేవంటూ హనుమకొండ జిల్లా బీఅర్ ఎస్ పార్టీ అధ్యక్షులకు నోటీసులు జారీ చేశారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కాజీపేట సర్కిల్ నుండి ఈ నోటీసులు జూన్ 25వ తేదీన జారీ అయ్యాయి. నోటీసులు జారీ సమాచారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఈ నోటీసులు జారీ చేశారు. పార్టీ ఆఫీస్ కోసం ల్యాండ్ కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలను మూడు రోజుల్లో అనుమతి పత్రాలు అందజేయాలని లేదంటే మున్సిపల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీస్ లో పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కూడా అన్ని జిల్లాల్లో కార్యాలయాలు నిర్మించుకుంది. ఆయా కార్యాలయాలకు స్థలాలను కూడా ప్రభుత్వం వద్దనే తీసుకున్నారు. నిర్మాణాలు చేశారు. అయితే వరంగల్ పార్టీ ఆఫీసుకు మాత్రం అనుమతులు లేవని నోటీసులు జారీ చేయడం ఆసక్తికరంగా మారింది. అంతే కాదు పార్టీ ఆఫీస్ కోసం ల్యాండ్ కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలను సమర్పించాలని అధికారులు ఆదేశించారు. నోటీసుల సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికారులు కేవలం మూడు రోజులు గడువు మాత్రమే ఇచ్చారు. దాదాపుగా వారం పూర్తయింది. ఇప్పుడు మున్సిపల్ అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.

## పుణె శివారులో ప్రమాదం

**- ఐదుగురు తెలంగాణ వాసులు మృత్యువాత**

నేటి ఫోకస్ న్యూస్, నారాయణఖేడ్-జూలై2:

మహారాష్ట్రలోని పుణె శివారులో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణకు చెందిన ఐదుగురు యువకులు మృతిచెందారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన ఆరుగురు యువకులు అజ్‌మేర్ దర్గా సందర్శనకు వెళ్లారు. తిరుగు ప్రయాణంలో పుణె శివారులోకి రాగానే వీరు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురైంది. మహబూబ్ ఖురేషి, ఫిరోజ్, ఖురేషి, రఫిక్, ఫిరోజ్ కురేషి, మజీద్ పటేల్ ఘటనా స్థలిలోనే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన సయ్యద్ అమర్‌ను పుణె ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతులంతా 25 ఏళ్ల లోపు వారేనని పోలీసులు తెలిపారు.

## సిఎం రేవంత్‌తో నోకియా బృందం భేటీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-జూలై2:

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నోకియా జర్మనీ ప్రతినిధి బృందం మర్యాదపూర్వక భేటీ అయ్యింది. ఈ భేటీలో పాల్గొన్న నోకియా గ్లోబల్ హెడ్ మార్టీన్, సేల్స్ హెడ్ మ్యాన్క్, గ్లోబల్ డైరెక్టర్ వెంకట్, రాజేష్, సీస్ రావ్, పద్మజ, ఎమ్మెల్యే మదన్ మోహన్ ఉన్నారు. అలాగే సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియన్ పారా సైక్లింగ్ టీమ్ మర్యాదపూర్వకంగా కలిసింది.

## నీట్‌పై ఈరోజైనా చర్చించండి

(మొదటి పేజీ తరువాయి..)

చర్చ జరిగేలా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నీట్ అంశంపై చర్చకు ప్రధాని మోదీ నాయకత్వం వహిస్తే సముచితంగా ఉంటుందని విశ్వసిస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు. జూన్ 28న నీట్ వ్యవహారంపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చించాలని విపక్షాలు కోరగా.. అందుకు నిరాకరించారన్నారు. సోమవారం ఇదే అంశంపై మళ్లీ చర్చకు అడిగిన విషయాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తు చేశారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామని స్పీకర్ విపక్షాలకు హామీ ఇచ్చారని లేఖలో పేర్కొన్నారు. నీట్ ఆశావహుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్.. ఈ వ్యవహారంపై నిర్మాణాత్మకంగా అడుగులు వేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నీట్ పరీక్షపై తక్షణమే దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఇది మన ఉన్నత విద్యా వ్యవస్థలో కుళ్లును బహిర్గతం చేసిందన్నారు. గత ఏడేళ్లలో 70కి పైగా పేపర్ లీకేజీలు జరిగాయని, వీటితో 2కోట్ల మంది విద్యార్థులపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు ధైర్యంగా, నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకుంటారని మనవైపే చూస్తున్నారని తెలిపారు. అందువల్ల పార్లమెంట్‌లో జరిగే చర్చ విద్యార్థుల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు తొలి అడుగుగా ఉండాలన్నారు. నీట్ అంశం తీవ్రత దృష్ట్యా బుధవారం లోక్‌సభలో చర్చకు సులభతరం చేసేలా చూడాలని అభ్యర్థిస్తున్నట్లు లేఖలో తెలిపారు.

## నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

(మొదటి పేజీ తరువాయి..)

అనుమతి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు టీజీఎస్‌ఆర్టీసీలో ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని, ప్రజా రవాణా వ్యవస్థకు పెద్ద పీట వేస్తూ తమ ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేస్తోందని అన్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఈ కొత్త బస్సులకు అనుగుణంగా నియమకాలు చేపడుతున్నట్లు వివరించారు. వీలైనంత త్వరగా 3035 పోస్టులను భర్తీ చేస్తామని స్పష్టం చేశారు

# అతిపెద్ద సమస్యగా సైబర్ క్రైమ్

- చదువుకున్న వారు సైతం మోసపోతున్నారు..
- సైబర్ నేరాలు, గంజాయిపై యుద్ధం చేస్తున్నాం..
- సినిమా థియేటర్లలో ఈ నేరాలపై ప్రచారం చేయాలి
- టీవీ చానళ్లు కూడా సామాజిక బాధ్యతను పంచుకోవాలి
- సిఎం రేవంత్ రెడ్డి పిలుపు







హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై2:

రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులకు మాత్రమే.. నేరగాళ్లకు కాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో ఆత్మస్థైర్యం నింపడం తమ ప్రభుత్వం బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరోకు సంబంధించి 27 ఫోర్ వీలర్స్, 40 బైక్స్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు 14 ఫోర్ వీలర్స్, 30 బైక్‌లను ప్రభుత్వం అందజేసింది. ఈ కొత్త వాహనాలను సీఎం రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. చదువుకున్నవారు కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడుతున్నారని, సైబర్ నేరగాళ్ల ఫిర్యాదుకు 1930 టోల్ ఫ్రీనంబర్ ఏర్పాటు చేశామని, నేరగాళ్ల నుంచి సైబర్ క్రైమ్ పోలీసులు రూ.31 కోట్లు రాబట్టారని, కొత్త నేర న్యాయ చట్టాలపై కూడా పోలీసులకు శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని, హత్య, అత్యాచారం కన్నా ఈ కాలంలో సైబర్ నేరాలే పెద్దవిగా మారాయన్నారు. మధ్యతరగతి, పే దలే సైబర్ నేరాలకు గురవుతున్నారని, విద్యార్థులు ఎక్కువగా గంజాయికి బానిసలుగా మారుతున్నారని, సమర్థత ప్రదర్శించిన అధికారులకు పదోన్నతులు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిది అని, మనం ఎదుర్కొంటున్న పెద్ద సమస్య డ్రగ్స్, సైబర్ నేరాలు అని, డ్రగ్స్ నేరగాళ్లు తెలంగాణ నేలపై అడుగు పెట్టాలంటే భయపడాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. చిరంజీవి ముందుకొచ్చి డ్రగ్స్ వ్యతిరేకంగా అవగాహన వీడియో ఇచ్చారని, డ్రగ్స్‌పై పోరాడుతున్న చిరంజీవిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని రేవంత్ ప్రశంసించారు. సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత సినీ పరిశ్రమపై ఉందని, టికెట్లు ధరలు పెంచాలని సినీ పెద్దలు తమ దగ్గరకు వస్తున్నారన్నారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్‌పై సినీ పరిశ్రమ అవగాహన కల్పించడం లేదన్నారు. పోలీస్ వ్యవస్థకు కావాల్సిన నిధులు, అధికారులను కేటాయించామని తెలిపారు. ప్రపంచం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య సైబర్ క్రైమ్. నేరాలను ఎదుర్కోవడంలో రాష్ట్రంలో సైబర్ క్రైం టీమ్ సమర్థవంతంగా పని చేస్తోందన్నారు. వారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. డ్రగ్స్ మహమ్మారితో కుటుంబం, వ్యవస్థ నాశనమవుతాయి. దురదృష్టవశాత్తు గల్లీ గల్లీలో డ్రగ్స్ వాడకం విచ్చలవిడిగా పెరిగింది. ఈ క్రమంలో డ్రగ్స్ నియంత్రణకు ప్రత్యేక సిబ్బందిని కేటాయించాం. గంజాయి మత్తులో నేరాలు జరుగుతున్నాయి. చిన్నారులపై దాష్టీకం జరుగుతున్న ఘటనలకు కారణం మాదకద్రవ్యాలే. తెలంగాణ యువకులు డ్రగ్స్‌కు బానిసలు కాకుండా.. సమస్యలపై పోరాటం చేసే సమర్థులుగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. డ్రగ్స్ నియంత్రణలో సమర్థవంతంగా పనిచేసినవారికి పదోన్నతి కల్పిస్తాం. ఇందుకు సంబంధించి శాసనసభలో చర్చించి చట్టాన్ని రూపొందిస్తాం. మీడియా.. రాజకీయ వివాదాలపై కాకుండా సమాజంలో సమస్యలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. ఇలాంటి కార్యక్రమాలపై ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మీడియాపై ఉంది అని రేవంత్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్రీ షరతులు విధించారు. సైబర్ క్రైమ్ , డ్రగ్స్ పై సినిమాల్లో అవగాహన కల్పించాలన్నారు. వందల కోట్ల బడ్జెట్ సినిమా అయినా సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై సినిమాకు ముందు ప్రదర్శించాలన్నారు. సినిమా టికెట్లు పెంచాలని ప్రభుత్వం దగ్గరకు వస్తున్నారని.. కానీ వీటిపై అవగాహన కల్పించడం లేదని ముఖ్యమంత్రి తెలిపారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై సినిమాకు ముందు కానీ సినిమా తరువాత అయిన 3 నిమిషాలు వీడియోతో అవగాహన కల్పించాలని... అలా కల్పించకపోతే వారి సినిమాలకు టికెట్లు పెంచే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అలాంటి నిర్మాతలకు, డైరెక్టర్లకు, తారాగణంకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలు ఉండవని తేల్చిచెప్పేశారు. సినిమా థియేటర్ల యాజమాన్యాలు కూడా సహకరించాలని కోరారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై థియేటర్లలో ప్రసారం చేయకపోతే అలాంటి థియేటర్లకు అనుమతి లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. టీవీ ఛానల్లు కూడా ఇలాంటి నేరాలపై అవగాహనకు సంబంధించిన ప్రకటనలు ప్రసారం చేయాలన్నారు. థియేటర్లలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఉచితంగా వీడియో ప్రదర్శించాలని కోరారు. డ్రగ్స్ నిర్మూలనను సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. డ్రగ్స్ నియంత్రణ కోసం చిరంజీవి వీడియో సందేశం పంపారని గుర్తుచేశారు. దేశంలోని యువత డ్రగ్స్ బారిన పడొద్దని అవగాహన కార్యక్రమంలో భాగమైనందుకు మెగాస్టార్ చిరంజీవిని అభినందిస్తున్నానని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణకు అలాంటి వాళ్లు చాలా మంది ముందుకు రావాలని.. సమాజం నుంచి ఎంతో తీసుకుంటున్న సినిమా వాళ్లు, కొంతైనా తిరిగి ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్, సైబర్ క్రైమ్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని.. వాటి నియంత్రణకు కృషిచేయాలని కోరారు.

## ఇరు రాష్ట్రాల సిఎంల చర్చలు

- స్వాగతించిన కోదండరామ్

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–జూలై2:

విభజన సమస్యలపై తెలుగు రాష్ట్రాల సీఎంలు చర్చించడాన్ని స్వాగతిస్తున్నట్లు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై చర్చిచేందుకు ఈనెల 6న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ అవనున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల భేటీపై ప్రొఫెసర్ కోదండరాం సానుకూలంగా స్పందించారు. పదేండ్ల సమస్యలపై ఇరు రాష్ట్రాల ప్రజలు ఇప్పటికీ ఏడుస్తున్నారని.. సమస్య ముగుస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రెండు రాష్ట్రాల ప్రజల తరపున చర్చ చేయడం మంచి పరిణామమని ప్రొఫెసర్ వెల్లడించారు. చంద్రబాబు ఏపీ ప్రజల ప్రతినిధిగా, రేవంత్ తెలంగాణ ప్రజల ప్రతినిధిగా సమస్యలపై చర్చిస్తారన్నారు. ముఖ్యమంత్రులు కలిసి మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోవడం తప్ప వేరే మార్గమే లేదన్నారు. పబ్లిక్ రంగ సంస్థల ఆస్తుల పంపకం, నదీజలాలు, ఉద్యోగుల విభజన అంశాలపై ఒక పరిష్కారం దొరుకుతుందన్నారు. కలిసి మాట్లాడుకుంటే పదేండ్ల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గతంలో సీఎంలుగా ఉన్న కేసీఆర్, జగన్ కలిసి భోజనం చేశారు తప్ప ప్రజా సమస్యలపై చిత్తశుద్ధితో చర్చించలేదని కోదండరాం విమర్శలు గుప్పించారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన షర్మిల

- వైఎస్ జయంత్యుత్సవాలకు ఆహ్వానం
- విజయవాడ కేంద్రంగా ఏపీ కాంగ్రెస్ ఏర్పాట్లు
- సీఎం, డిప్యూటీ సీఎంలను నేరుగా కలిసి ఆహ్వానం

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)–జూలై2:

దివంతగ వైఎస్ జయంత్యుత్సవాలకు హాజు కావాలని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ షర్మిల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతో సమావేశం అయ్యారు. జూలై ఎనిమిదో తేదీన వైఎస్ 75వ జయంతిని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు విజయవాడలో భారీ ఏర్పాట్లు చేసుకుటున్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల్ని ఆహ్వానిస్తున్నారు. రాహుల్ గాంధీ కూడా వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎంలను కూడా షర్మిల ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్కలను కలిసి షర్మిల ఆహ్వానించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో ప్రత్యేక అనుబంధం ఉన్న వారినందర్నీ ఆహ్వానిస్తున్నారు. తెలంగాణలో షర్మిల సొంత పార్టీ పెట్టుకున్న సమయంలో కూడా వైఎస్ జయంతిని భారీగా నిర్వహించారు. కానీ అతి తక్కువ మంది మాత్రమే హాజరయ్యారు. అప్పట్లో షర్మిల వేరే పార్టీ పెట్టుకోవడమే దీనికి కారణం. ఈసారి పెద్ద ఎత్తున తెలంగాణలోని వైఎస్ ఆత్మీయులు విజయవాడలో జరగబోయే వైఎస్ జయంతి వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉంది. రేవంత్ రెడ్డి పాల్గొంటారా లేదా అన్నదానిపై అధికారిక ప్రకటన త్వరలో వచ్చే అవకాశం ఉంది. భట్టి విక్రమార్క ఇప్పటికీ వైఎస్ ఫోటోను తన ఇంట్లో ఉంచుకుంటారు. రాజకీయంగా ఏ కార్యక్రమం చేపట్టినా ఆయనకు దండం పెట్టుకునే బయలుదేరుతారు. తెలంగాణలో అనేక మంది సీనియర్ నేతలకు వైఎస్ తో కలిసి పని చేశారు. ఈ క్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధార్ బాబు లాంటి వారు కూడా వైఎస్ విధేయులే. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇమేజ్ ను కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో వినియోగించుకునేందుకు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో వైఎస్ జయంతిని ఘనంగా నిర్వహించడాన్ని టాస్క్‌గా తీసుకున్నారు. అదే సమయంలో వైసీపీ నేతలు వైఎస్ జయంతి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయడం లేదు. ఓటమి భారంలో ఉన్నవారు.. వైఎస్ జయంతి వేడుకలు నిర్వహించే పరిస్థితుల్లో లేరు. అయితే ఇప్పుడు షర్మిల ఘనంగా వైఎస్ జయంతిని వ్యూహాత్మకంగా నిర్వహిస్తున్నందున తాము పట్టించుకోకపోతే వైఎస్ అభిమానులంతా కాంగ్రెస్ వైపు వెళ్లిపోతారన్న ఆందోళన వైసీపీలో వ్యక్తమవుతోంది. అందుకే తమ పార్టీ నేతల్ని వైఎస్ జయంతి కార్యక్రమానికి వెళ్లకుండా చేయాలని అనుకుంటున్నారు.

## భర్త వేధింపులకు భార్య ఆత్మహత్యాయత్నం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–జూలై2:

నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలోని సన్ సిటీలో దారుణం చోటు చేసుకుంది. వివాహమై మూడు నెలలు కాకముందే భర్త ప్రవీణ్ వేధింపులకు తెరదీశాడు. దీంతో వేధింపులు తట్టుకోలేక మూడు అంతస్తుల బిల్డింగ్‌పై నుంచి దూకి మహిళ ఆత్మహత్యాయత్నం చేసుకుంది. వివాహం జరిగినప్పటి నుంచి తనను వేధింపులకు గురవుతున్నట్టుగా తల్లిదండ్రులకు బాధితురాలు చెప్పింది. వేధింపులు భరించలేక తల్లిదండ్రుల ఇంటికి సదరు మహిళ వెళ్లింది. కుటుంబ సభ్యులు నచ్చచెప్పి తిరిగి అత్తారింటికి పంపారు. తిరిగి భర్త ప్రవీణ్ దగ్గరకు వచ్చాక వేధింపులు తగ్గకపోగా మరింత తీవ్రతర మయ్యాయి. దీంతో వేధింపులు తట్టుకోలేక మూడో అంతస్తు పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం చేసింది. బిల్డింగ్ నుంచి దూకడంతో మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి నార్సింగి పోలీసులు చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మోదీ ప్రపంచంలో అవన్నీ సాధ్యమే: రాహుల్

న్యూఢిల్లీ, నేటి ఫోకస్ న్యూస్–జూలై2:

లోక్‌సభలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని వ్యాఖ్యలను పార్లమెంట్ రికార్డుల నుంచి తొలగించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. మోదీ ప్రపంచంలో నిజాలను చెరిపేస్తారు. కానీ వాస్తవ ప్రపంచంలో అది సాధ్యం కాదు. నేను చెప్పాలనుకున్న నిజం చెప్పాను. వారు కావాలంటే అంతా తొలగించుకోని. నిజం ఎప్పటికీ నిజమే అని రాహుల్ స్పష్టం చేశారు. పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యే ముందు ఆయన మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా పై విధంగా సామాధనం ఇచ్చారు.

# ప్రజాతీర్పును గౌరవించండి

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)–జులై 2:

లోక్‌సభ ఎన్నికల్లో దేశ ప్రజలంతా పరిపక్వతతో తీర్పునిచ్చారని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. వరుసగా మూడోసారి తాము అధికారంలోకి రావడంతో కొందరు తీవ్ర మనస్తాపానికి గురయ్యారని కాంగ్రెస్‌కు పరోక్షంగా చురకలంటించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం చర్చ సందర్భంగా ప్రధాని మోదీ మంగళవారం లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా విపక్షాలపై విరుచుకుపడ్డారు. ఎన్ని అబద్ధాలు చెప్పినా లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలకు మళ్లీ ఘోర ఓటమి తప్పలేదని.. వారి బాధను అర్థం చేసుకోగలనని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీపై మోదీ వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. “కాంగ్రెస్ ప్రతిపక్షంలోనే కూర్చోవాలని ప్రజలు మరోసారి తీర్పునిచ్చారు. వరుసగా మూడు సార్లు ఆ పార్టీ 100 మార్క్ దాటలేదు. ఇన్నిసార్లు ఓడినా వారిలో ఎలాంటి మార్పు రాలేదు. ప్రజలు ఏం కోరుకుంటున్నారో ప్రతిపక్ష నేతలకు అర్థం కావట్లేదు. 99 సీట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు మిఠాయిలు పంచుకుంటున్నారు. కాంగ్రెస్‌కు వందకు 99 సీట్లు రాలేదు. 543లో 99 వచ్చాయి. వారి స్ట్రైక్ రేట్ 26శాతం మాత్రమే. ప్రజా తీర్పును వారు ఇకనైనా గౌరవించాలి” మోదీ దుయ్యబట్టారు.

“వికసిత్ భారత్ లక్ష్యంగా రాష్ట్రపతి మార్గదర్శనం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంపై పలువురు సభ్యులు అభిప్రాయాలు చెప్పారు. సభ గౌరవాన్ని, హుందాతనాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. పదేళ్లలో అవినీతిరహిత పాలన అందించాం. అది చూసే ప్రజలు మరోసారి మాకు అవకాశమిచ్చారు. గత పదేళ్లలో ప్రపంచ దేశాల్లో దేశ ప్రతిష్ఠ మరింత పెరిగింది. ఇవాళ ప్రపంచమంతా మనవైపు చూస్తోంది. భారత్ ప్రథమ్ అనే మా విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. ఏ కార్యక్రమం చేపట్టినా భారత్ ప్రథమ్ కేంద్రంగానే తీసుకుంటున్నాం. మా పథకాలన్నీ అట్టడుగు వర్గాలకు చేరాలనేదే మా విధానం” అని ప్రధాని తెలిపారు.

**అప్పుడు ప్రతి రోజు కుంభకోణాల వార్తలే..:** “దేశంలో కొన్ని దశాబ్దాల పాటు బుజ్జగింపు రాజకీయాలు కొనసాగాయి. దాంతో దేశం తీవ్రంగా నష్టపోయింది. 2014లో దేశం నిరాశ, నిస్పృహలో కూరుకుపోయింది. ప్రజలంతా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోయారు. ఆ సమయంలో ప్రతి సామాన్యుడి నోట ఒకటే మాట వినబడేది.. ‘ఈ దేశంలో మార్పు రాదా?’ అని..! అప్పుడు ఏ పేపర్ చూసినా కుంభకోణాల వార్తలే కన్పించేవి. గత ప్రభుత్వాల పాలనలో రూపాయిలో యాభై పైసలు అవినీతి జరిగేది. గతంలో గ్యాస్ కనెక్షన్ల కోసం ఎంపీల చుట్టూ తిరగాల్సిన పని ఉండేది. రేషన్ బియ్యం దొరకడం కష్టంగా ఉండేది. వీటన్నిటితో ప్రజలు విసుగెత్తిపోయారు. మమ్మల్ని ఎన్నుకున్న తర్వాతే మార్పు మొదలైంది. ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరిగింది” అని ప్రధాని తెలిపారు.

**రాజ్యాంగం నెత్తిన పెట్టుకుని..:** “2014కు ముందు దేశంలోకి ఉగ్రవాదులు చొరబడి దేశంలో ఎక్కడపడితే అక్కడ దాడులు చేసేవారు. మేం వచ్చాకే ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాం. సర్జికల్ స్ట్రైక్స్ చేశాం. రాజ్యాంగాన్ని తలపై పెట్టుకుని చిందులేస్తున్న వారు.. జమ్ముకశ్మీర్‌లో దాన్ని అమలు చేయలేక.. అంబేద్కర్‌ను అవమానించారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని తొలగించాకే అక్కడ శాంతిభద్రతలు మెరుగయ్యాయి. అక్కడ రాళ్ల దాడులు తగ్గాయి. గతంలో దోషులు చట్టం నుంచి తప్పించుకునేవారు. 2014 తర్వాత దోషుల ఇళ్ల వద్ద కూడా బుల్లెట్ల వర్షం కురిసింది. మేం వచ్చాకే తుప్పుపట్టిన చట్టాలను రద్దు చేశాం.” అని మోదీ గుర్తుచేశారు.

**ప్రధాని ప్రసంగంలో ఏపీ ప్రస్తావన.. :** ఈ సందర్భంగా ఇటీవల పలు రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ప్రధాని ప్రస్తావించారు. “లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మా కూటమి క్వీన్ స్వీప్ చేసింది. ఒడిశాలో జగన్నాథుడి ఆశీస్సులతో ప్రభుత్వం ఏర్పాటు చేశాం. అనేక రాష్ట్రాలు భాజపా పాలనను కోరుకుంటున్నాయి” అని మోదీ తెలిపారు.

**విపక్షాల ఆందోళన.. స్పీకర్ సీరియస్..:** ప్రధాని మోదీ ప్రసంగిస్తుండగా విపక్షాలు ఆందోళనకు దిగాయి. నీట్ పేపర్ లీకేజ్, మణిపుర్ అంశాలపై చర్చించాలని డిమాండ్ చేస్తూ గట్టిగట్టిగా నినాదాలు చేశాయి. దీంతో స్పీకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకోవడం సబబు కాదన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. సభను తప్పుదోవ పట్టించొద్దన్నారు. అయినప్పటికీ వారు వినిపించుకోలేదు. ప్రధాని మాట్లాడుతున్నంత సేపు ‘మణిపుర్.. మణిపుర్’ అంటూ నినాదాలు చేశారు. వారి నిరసన మధ్యే ప్రధాని ప్రసంగాన్ని కొనసాగించారు.

## ములుగు జిల్లా పేరు మార్పునకు కసరత్తు

- నేడు ప్రజాభిప్రాయ సేకరణకు రంగం సిద్ధం
- సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లాగా నామకరణం
- మంత్రి సీతక్క చొరవతో మార్చేందుకు యత్నం

ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై2:

ములు జిల్లా పేరు మార్పుకు కసరత్తు మొదలైంది. ఆ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ విడుదల చేశారు. అభ్యంతరాల స్వీకరణకు బుధవారం జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. తాజాగా ములుగు నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి సీతక్క ఒక అడుగు ముందుకు వేశారు. ములుగును సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మార్చే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మంత్రి చొరవ ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ దినకర్ పేరు మార్పుకు చర్యలు మొదలు పెట్టారు. సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా పేరు మారుస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 3వ తేదీ బుధవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించే గ్రామ సభలలో వారి అభ్యంతరాలు, సూచనలు తెలియపర్చవచ్చని సూచించారు. హిందీ, ఇంగ్లీష్ తెలుగు మూడు భాషలలో వారి అభ్యంతరాలు తెలియపరచాలి సూచించారు. జిల్లాల విభజన సమయం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి అనేక పోరాటాల ఫలితంగా ములుగు జిల్లా ఏర్పడింది. 9 మండలాలతో కూడిన ఈ అడవుల జిల్లా ఓ చారిత్రక జిల్లాగా ఏర్పడింది. ఆరంభం నుండి ఈ జిల్లాను సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక వినతులు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. కానీ పేరు మార్పు ప్రతిపాదన ఆచరణకు నోచుకోలేదు. ఈ క్రమంలో బుధవారం గ్రామసభ అనంతరం ఈ తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తారు. గెజిట్‌లో ములుగుకు జిల్లా సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఆమోదముద్ర లభిస్తుంది. మేడారం సమ్మక్క సారక్క దేవతలు కొలువుదిరిన ఈ జిల్లాలో అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. పర్యాటక కేంద్రంగా కూడా విరాజిల్లుతుంది. యూనెస్కో గుర్తింపుపొందిన రామప్ప దేవాలయం కూడా ఈ జిల్లాలోనే ఉంది. సమ్మక్క సారక్క దేవతల పేరు చెప్పగానే ములుగు జిల్లా గుర్తుకొస్తుంది. కాబట్టి సమ్మక్క సారక్క ములుగు జిల్లాగా ఈ జిల్లా పేరును మార్చాలని స్థానిక ప్రజలు అనేక మార్లు ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక మంత్రి సీతక్క చొరవతో ఎట్టకేలకు కల నెరవేరబోతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రేసేతర ప్రధానిని జీర్ణించుకోలేని రాహుల్

- రాహుల్ ప్రసంగం తీరు దారుణం
- ఆయనలా ఎవరూ ప్రవర్తించరాదు
- ఎన్‌డిఎ ఎంపిలకు ప్రధాని మోడీ ఉద్బోధ

న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)–జూలై2:

కాంగ్రెస్సేతర నేత వరుసగా మూడోసారి ప్రధాని కావడాన్ని హస్తం పార్టీ జీర్ణించుకోలేకపోతోందని నరేంద్రమోదీ విమర్శించారు. ప్రతిపక్ష నేత హోదాలో ఉండి రాహుల్ గాంధీ సభలో అవమానకర ప్రసంగం చేశారని దుయ్యబట్టారు. ఆయనలా ఎవరూ ప్రవర్తించొద్దని.. ఎన్డీయే ఎంపీలంతా పార్లమెంటరీ విధి విధానాలను తప్పనిసరిగా పాటించాలని ప్రధాని సూచించారు. ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం మంగళవారం జరిగింది. ఈసందర్భంగా అధికార పక్ష ఎంపీలకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా కొత్తగా ఎన్నికైన సభ్యులు నిబంధనల విషయంలో సీనియర్లను అడిగి తెలుసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా కాంగ్రెస్, రాహుల్‌గాంధీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. సమావేశంలో మోదీ ప్రసంగం వివరాలను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. సోమవారం పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత ప్రవర్తించిన తీరు అమర్యాదకరం. స్పీకర్ స్థానాన్ని ఆయన అవమానించారు. ఆయనలా ఎన్డీయే సభ్యులెవరూ ప్రవర్తించొద్దు. కొన్ని దశాబ్దాల పాటు ప్రధాని కుర్చీని ఓ కుటుంబం తన గుప్పిట్లో ఉంచుకుంది. కానీ మా ప్రభుత్వం దేశ నేతలందరికీ సమాన గౌరవం ఇస్తుంది. పార్టీలకు అతీతంగా దేశంలోని ప్రతీ ఎంపీ తమ కుటుంబసభ్యులతో కలిసి ప్రధానమంత్రి సంగ్రహాలయ్ (గతంలోని నెహ్రూ మ్యూజియం)ను సందర్శించాలి. అందులో మాజీ ప్రధాని నెహ్రూ నుంచి మోదీ వరకు ప్రధానుల ప్రయాణాన్ని అందంగా ప్రదర్శించారు. వారి జీవిత విశేషాలను మనమంతా తెలుసుకోవాలని ప్రధాని ఎంపీల (ఔఆం ఓఖబ)కు సూచించినట్లు రిజిజు తెలిపారు. ఎంపీలు తాము మాట్లాడాలనుకున్న అంశంపై ముందుగానే అధ్యయనం చేయాలని మోదీ తెలిపారు. మీడియా ముందు అనవసర వ్యాఖ్యలు చేయొద్దని హెచ్చరించారు. సొంత నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ చేరువగా ఉండాలని, దేశ సేవకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని సూచనలు చేశారు.

## పలు జిల్లాలకు కొత్త కలెక్టర్లు

- 11మందిని బదిలీ చేస్తూ సిఎస్ ఉత్తర్వులు
- శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్

నేటి ఫోకస్ న్యూస్, అమరావతి–జూలై2:

రాష్ట్రంలో 11 మంది ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం బదిలీ చేసింది. వివిధ జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది. వివిధ జిల్లాల కలెక్టర్లుగా నియమించింది. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా స్వప్నిల్ దినకర్‌ను బదిలీ చేసింది. ఇక పార్వతీపురం జిల్లా కలెక్టర్‌గా ఏ శ్యామ్ ప్రసాద్‌ని నియమించింది. అనకాపల్లి జిల్లా కలెక్టర్‌గా కె. విజయ, కోనసీమ జిల్లా కలెక్టర్‌గా మహేష్ కుమార్ , పల్నాడు జిల్లా కలెక్టర్‌గా పి. అరుణ్ బాబు, నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఆనంద్, తిరుపతి జిల్లా కలెక్టర్‌గా డి. వెంకటేశ్వర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకురి శ్రీధర్, కడప జిల్లా కలెక్టర్‌గా తోలేటీ శివశంకర్, సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా చేతన్, నంద్యాల జిల్లా కలెక్టర్ బి. రాజకుమారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌గా హరేందిరా ప్రసాద్‌ను నియమించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ ఈ రోజు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు రాష్ట్రంలోని నలుగురు సీనియర్ ఐపీఎస్‌లను ఇటీవల బదిలీ చేసింది. ఆ కొద్ది రోజులకే పలువురు అధికారులను ప్రభుత్వం బదిలీ చేయడం గమనార్హం.

## లిఫ్ట్‌లో పడి పూజారి దుర్మరణం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్–జూలై2:సికింద్రాబాద్ ఈస్ట్ మారేడ్ పల్లిలో విషాదం చోటుచేసుకుంది. ఓ ఇంట్లో పూజ చేయడానికి వెళ్లిన పూజారి మంగళవారం రన్నింగ్ లిఫ్ట్ కిందపడి మృతి చెందాడు. తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ విషాదం జరిగింది. మారేడ్ పల్లిలోని ఓ వ్యక్తి ఇంట్లో పూజ నిర్వహించడానికి వచ్చిన పూజారి నర్సింహమూర్తి లిఫ్ట్ రాక ముందే గేట్ తెరచి అందులోకి ప్రవేశించాడు. దీంతో లిఫ్ట్ గ్రౌండ్ లో పడిపోయాడు. అంతలోనే పైనుంచి లిఫ్ట్ వచ్చి మీద పడిపోయింది. దీంతో పూజారి నర్సింహమూర్తి చనిపోయారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నేటి ఫోకస్ న్యూస్
బుధవారం 03, జూలై 2024

# పూర్తి కావొస్తున్న గేమ్‌ఛేంజర్ షూటింగ్








**టాలీవుడ్ సినీ జనాలతోపాటు** పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి గేమ్‌ఛేంజర్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. పొలిటికల్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ భామ కియారా అద్వానీ ఫీమేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాగా ఈ చిత్రం చాలా కాలం నుంచి షూటింగ్ జరుపుకుంటుందని తెలిసిందే. ఇంతకీ సినిమా ఎప్పుడు పూర్తవుతుందో.. కొత్త అప్‌డేట్స్ ఎప్పుడు వస్తాయోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్న అభిమానుల కోసం శంకర్ కాంపౌండ్ నుంచి ఓ క్లారిటీ వచ్చేసింది. గేమ్ ఛేంజర్ షూటింగ్ ఇంకా 10-15 రోజులు మాత్రమే మిగిలి ఉందని శంకర్ చెప్పాడు. ఇండియన్ 2 విడుదలవగానే వీలైనంత త్వరగా గేమ్ ఛేంజర్‌ను పూర్తి చేస్తానని చెప్పడంతో హమ్మయ్య అని ఊపిరి పీల్చుకుంటున్నారు. ఈ మూవీలో సునీల్, నవీన్ చంద్ర, శ్రీకాంత్, బాలీవుడ్ నటుడు హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరాయ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. గేమ్‌ఛేంజర్‌లో రాంచరణ్ కథానుగుణంగా తండ్రీ కొడుకులుగా కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్.. కాగా తండ్రి పాత్రకు జోడీగా అంజలి కనిపించనుంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి పాపులర్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# వెంకీతో అనిల్ రావిపూడి చిత్రం

## యాక్షన్ నేపథ్యంలో మూవీ..

**గతేడాది 'భగవంత్ కేసరి'** చిత్రంతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడి తాజాగా మరో చిత్రానికి శ్రీకారం చుట్టారు. వెంకటేష్‌తో ఆయనొక సినిమా చేయబోతున్నారనే వార్త చాలాకాలంగా హల్‌చల్ చేస్తోంది. కొద్ది రోజుల క్రితం ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. 'ఎఫ్2', 'ఎఫ్3' చిత్రాల తర్వాత వెంకటేశ్‌తో అనిల్ పని చేస్తున్న చిత్రమిది. ఇందులో ఓ నాయికగా మీనాక్షి చౌదరిని ఇప్పటికే ఎంపిక చేశారు. తాజాగా మరో నాయిక పాత్ర కోసం ఐశ్వర్య రాజేశ్‌ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. బాపట్ల జిల్లా శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ఈ ప్రాజెక్టుకు సంబంధించిన స్క్రిప్ట్‌ను స్వామి పాదాల చెంత ఉంచి పూజలు నిర్వహించారు. అనంతరం అనిల్ రావిపూడి మాట్లాడుతూ 'యాక్షన్ నేపథ్యంలో సాగే సినిమా ఇది. ఇందులో వెంకటేశ్ భార్యగా ఐశ్వర్య, ఆయన ప్రియురాలి పాత్రలో మీనాక్షి చౌదరి కనిపించనున్నారు. ఈ నెల 3 నుంచి చిత్రీకరణ మొదలుపెడతాం. నవంబరులో పూర్తి చేసి వచ్చే సంక్రాంతికి తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నాం' అన్నారు. ఎస్.వి.సి సంస్థలో వస్తున్నా 58వ చిత్రమిది. దిల్ రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై శిరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




# సరిపోదా శనివారం నుంచి పాట రిలీజ్..




**న్యాచురల్ స్టార్ నాని కాంపౌండ్** నుంచి వస్తోన్న తాజా చిత్రం 'సరిపోదా శనివారం'. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో నాని 31గా తెరకెక్కుతున్న సరిపోదా శనివారం నుంచి ఇప్పటికే మేకర్స్ మ్యూజికల్ హీట్ వేవ్ షురూ చేశారని తెలిసిందే. సూర్య మ్యాడ్‌నెస్ కౌంట్ డౌన్ షురూ.. అంటూ ఫస్ట్ సింగిల్ గరం గరం సాంగ్‌ను విడుదల చేయగా నెట్టింట హల్ చల్ చేస్తోది. ఈ మూవీని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేస్తున్నారు.ఈ చిత్రం ఇతర భాషల్లో టైటిల్‌తో విడుదలవుతుంది. ఈ మేరకు గరం గరం సాంగ్‌ను తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేశారు. అంటే సుందరానికి తర్వాత నాని-వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ మూవీలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంక ఆరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ మూవీకి జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తోంది. గ్యాంగ్‌లీడర్ తర్వాత నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది.

# డబుల్ ఇస్మార్ట్ నుంచి సాంగ్ వచ్చేసింది

**రామ్ పోతినేని ప్రస్తుతం పూరి జగన్నాథ్** దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతోన్న 'డబుల్ ఇస్మార్ట్'లో నటిస్తున్నారు. ఇది 2019లో విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌ను అందుకున్న 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్. ఈ సినిమాలో హీరోయిన్‌గా కావ్య థాపర్ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్‌దత్, అలీ, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మి కౌర్ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమా ఆగస్టు 15న విడుదలవుతోంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్ అందరికీ మంచి కిక్ ఇచ్చి.. సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. సోమవారం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను 'మాస్ సాంగ్ ఆఫ్ ది ఇయర్' అంటూ మేకర్స్ విడుదల చేశారు. 'స్టెప్పామార్' అంటూ సాగే ఈ పాట హై ఎనర్జిటిక్ మాస్ మూమెంట్స్‌తో సాగింది. ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యం అందించగా, అనురాగ్ కులకర్ణి, సాహితీ ఆలపించారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ సాంగ్‌కు మణిశర్మ సంగీతం అందించారు.

